PRGI No: TGBIL/25/A0946

# విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

DK MEDIA
approved by Govt of INDIA, TELANGANA
OUR SERVICES
* NEWS PAPER * DK ADS & PROMOTIONS
* NEWS CHANNEL * DK PRINTERS
* DK GRAPHICS * DK PUBLICATIONS
WE'RE HIRING REPORTERS
for more details 9440711117, www.vishalajyothi.com

వరంగల్ సంపుటి : 01 సంచిక : 330 సోమవారం, జూన్ 22 2026, పేజీలు - 5 వెల : 5 రూ/-

### ఢిల్లీ ఎయిర్‌పోర్టులో 45 నిమిషాలు ఆగిపోయిన ప్రధాని..

# నీట్ పరీక్షే కారణమా..?

**ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ఢిల్లీ ఎయిర్‌పోర్టులో 45 నిమిషాలపాటు ఆగిపోయారు**

**ఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ఢిల్లీ ఎయిర్‌పోర్టులో 45 నిమిషాలపాటు ఆగిపోయారు. దీనికి కారణం నీట్ యూజీ పరీక్ష. ఆదివారం ఉదయం ప్రధాని మోదీ.. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో జరిగిన యోగా డే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అక్కడినుంచి తిరిగి మధ్యాహ్నం న్యూఢిల్లీ చేరుకున్నారు. ఆయన ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకునేసరికి మధ్యాహ్నం 1.15 గంటలైంది. ఆయన వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోవచ్చు. ప్రధాని కాబట్టి, ఎయిర్‌పోర్ట్ నుంచి త్వరగా బయటకు వచ్చి, తన అధికారిక నివాసానికి వెళ్లొచ్చు. ఇందుకోసం ట్రాఫిక్ కూడా క్లియర్ చేస్తారు. ఆయన ప్రయాణానికి ఎటువంటి ఆంక్షలు ఉండవు.అయినప్పటికీ మోదీ అక్కడే ఉండిపోయారు. అది కూడా 45 నిమిషాలు. 1.15 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు మోదీ ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లోనే ఉన్నారు. 2.00 గంటల తర్వాతే అక్కడి నుంచి బయల్దేరి తన అధికారిక



నివాసానికి వెళ్లారు. ప్రధాని అలా 45 నిమిషాలపాటు ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లోనే ఉండిపోవడానికి కారణం నీట్ పరీక్ష.

ఆదివారం మధ్యాహ్నం దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే. ఢిల్లీలో కూడా చాలా సెంటర్లలో ఈ పరీక్ష జరుగుతోంది. అసలే ఇది చాలా ముఖ్యమైన పరీక్ష. పైగా ఒక్క నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతించరు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రధాని మోదీ ఎయిర్‌పోర్ట్ నుంచి 1.15 గంటలకు బయటకు వస్తే.. తనకోసం ట్రాఫిక్ ఆపడం, సెక్యూరిటీ వంటి వాటి వల్ల ఇతరులకు ఇబ్బంది కలగవచ్చు.అందులో పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు కూడా ఉండొచ్చు. తను వెళ్లడం వల్ల నీట్ అభ్యర్థులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ప్రధాని ఎయిర్‌పోర్ట్‌లోనే ఉండిపోయారు. పరీక్ష ప్రారంభమైన 2.00 గంటల తర్వాత మోదీ ఎయిర్‌పోర్ట్ నుంచి తన నివాసానికి వెళ్లిపోయారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదని మోదీ ఆలోచించి నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామంగా పలువురు చెబుతున్నారు. ఇక, నీట్ పరీక్ష కొద్దిసేపటి క్రితమే ముగిసింది.



### రేపు ఢిల్లీకి వస్తున్నా, మీదే బాధ్యత

# రేవంత్ బిగ్ ట్విస్ట్..!!

**హైదరాబాద్, జూన్ 21 :**సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటనకు సిద్ధమయ్యారు. మెట్రో ప్రాజెక్టు విషయంలో సీఎం రేవంత్ కొద్ది రోజులుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని టార్గెట్ చేస్తున్నారు. కిషన్ రెడ్డి లక్ష్యంగా విమర్శలు చేస్తున్న సీఎం.. నిధులు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పుడు ఢిల్లీకి వెళ్లాలని డిసైడ్ అయిన రేవంత్.. తాజాగా కిషన్ రెడ్డికి లేఖ రాసారు. అందులో కీలక అంశాలను ప్రస్తావించారు. రైల్వే మంత్రితో సమావేశం ఏర్పాటు చేయించాలని కోరారు. కిషన్ రెడ్డి స్పందన ఇప్పుడు కీలకంగా మారుతోంది.సీఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లేందుకు సమాయత్తం అవుతున్నారు. ఈ సమయంలోనే కిషన్ రెడ్డి కి మరో లేఖ రాసారు.

### ఆరోగ్య తెలంగాణకు

# యోగానే మార్గం

: మంత్రి పొన్నం ప్రభాకర్




**సిద్దిపేట జిల్లా, జూన్ 21 :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు(ఆదివారం) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు వద్ద యోగా దినోత్సవంలో పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. మంత్రి పొన్నం, స్థానిక యువకులు, ఔత్సాహితులతో కలిసి యోగాసనాలు చేసి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తరుపున 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు.యోగా అనేది సంప్రదాయంగా ప్రాచీన భారత వ్యవస్థలో, మన జీవన ప్రక్రియలో ఒక అంతర్భాగమని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ప్రజలందరికీ యోగాపై ప్రేరణ కలిగే విధంగా హుస్నాబాద్‌లో 12 సూర్య నమస్కారాలతో విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

# 70 ఏళ్లలోనూ యవ్వనంగా..

### యోగా డేలో సీక్రెట్ చెప్పిన ప్రధాని మోదీ!

**పశ్చిమ బెంగాల్:** పశ్చిమ బెంగాల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మోదీ పలు కీలక సూచనలు చేశారు. యోగా అనేది సంవత్సరంలో ఒక రోజులా మారకూడదని.. జీవితంలో ఒక భాగమవ్వాలని పిలుపునిచ్చారు. 70 ఏళ్ల వయస్సులోనూ రో గాల బారి నుంచి కాపాడుకోవాలంటే యోగాని ప్రాక్టీస్ చేయా లని సూచించారు. యోగా 365 కార్యక్రమాన్ని ప్రారం భిం చామని.. యువతతో పాటు అందరూ పాల్గొనాలని ప్రధాని నరేం ద్ర మోదీ పిలుపుని చ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సం దర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కోల్‌కతాలోని రెడ్ రోడ్‌లో జరిగిన యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. పశ్చిమ బెం గాల్ రాష్ట్రవ్యాప్తంగా




తొలిసారిగా పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ యోగా డేలో వేలాది మంది పాల్గొన్నారు. ఉదయం 6:30 గంటలకే ఈ కార్యక్రమానికి చేరుకున్న మోదీ.. యోగా చేస్తే వచ్చే

ప్రయోజనాలను ప్రజలకు వివరించారు.యోగా కేవలం వ్యక్తిగత జీవితాన్ని మెరుగుపరచడానికే కాదని, ప్రపంచ భవిష్యత్ కోసం కూడా అవసరమంటూ ప్రధాని మోదీ ప్రసంగించారు. యోగా అనేది ప్రపంచాన్ని భారతదేశంతో అనుసంధా నించిం దని, ఇది మనుషులను ఒక్కటి చేస్తుందని ప్రధాని అన్నారు. జూన్ 21 ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్సవంగా మారి ందని చెప్పారు. స్వామీ వివేకానంద, రవింద్రనాథ్ ఠాగూర్, శ్రీ అరబిందో వంటి మహనీయులు పుట్టిన గడ్డపై యోగా కార్యక్రమంలో పాల్గొనడం గొప్ప ఆధ్యాత్మిక అనుభూతి ఇస్తోందని ప్రధాని అన్నారు.యోగా డేలో ప్రధాని మోదీ మాట్లాడిన ప్రసంగాల్లో ఇదే హైలెట్‌గా నిలిచింది. వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా ఉండేందుకు యోగా దోహదపడుతుందన్నారు.

### తెలంగాణ మట్టి గడ్డను తీర్చిదిద్దిన

# ముద్దుబిడ్డ జయశంకర్

: హరీశ్ రావు



**హైదరాబాద్, జూన్ 21:** తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జన్మదినం నేడు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్ రావు తన ఎక్స్ ఖాతా వేదికగా ఆదివారం స్పందించారు. ' తెలంగాణ మట్టి గడ్డను తీర్చిదిద్దిన ముద్దుబిడ్డ. తెలంగాణ ఉద్యమానికి సైద్ధాంతిక పునాదులు వేసిన మహోన్నత దార్శనికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారు. చివరి శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధనకే అంకితమైన ఆయన జీవితం, పోరాటం, త్యాగం తరతరాలకు స్ఫూర్తి. వారి ఆశయాలకు అనుగుణంగా, ఎంతటి త్యాగాలకైనా సిద్ధపడి తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు కంకణ బద్ధులమై ఉంటామని పునరుద్ఘాటిస్తూ.. ఆచార్య జయశంకర్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు' అని మాజీ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు.

# జయశంకర్ ఆశయ సాధనే బీఆర్ఎస్ లక్ష్యం

: కేసీఆర్

**హైదరాబాద్, జూన్ 21 :** ఈరోజు ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఘన నివాళి అర్పించారు. తెలంగాణ సిద్ధాంతకర్త, రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితాన్ని ధారపోశారని, ఈ సందర్భంగా ఆ మహనీయుడిని స్మరించుకుందామని పేర్కొన్నారు. ఈ మేరకు కేసీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు. బాల్యం నుంచే తెలంగాణ అస్తిత్వం కోసం, సామాజిక రాజకీయ చైతన్యంతో ఆలోచన చేస్తూ, అందుకు తగ్గ భావజాల వ్యాప్తిని కొనసాగించిన నిస్వార్థ మేధావి, తెలంగాణ స్వాప్నికుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమాన్ని తాను ముందుకు తీసుకుపోయే క్రమంలో తన



ఆలోచనలకు జయశంకర్ దిక్సూచిగా నిలిచారని తెలిపారు .జయశంకర్ నాకు సైద్ధాంతిక మార్గదర్శిగా నిలిచా రు..రాష్ట్ర సాధన పోరాటంలో జయశంకర్ తనకు సైద్ధాంతిక మార్గదర్శిగా నిలిచారని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, రాజ్యాంగబద్ధంగా, పార్లమెంటరీ ప్రజాస్వామ్య పంథా ద్వారా మాత్రమే సాధ్యమనే విశ్వాసంతో నిర్దిష్ట పరిస్థితులకు అనుసరించి సాగిన తన కార్యాచరణకు ఆయన భేషరతుగా మద్దతునిచ్చారని చెప్పుకొచ్చారు. జయశంకర్ స్ఫూర్తి, ఎం తో ఉన్నతమైనదని.. క్రియాశీలమైనదని తెలిపారు. నాటి పదేళ్ల బీఆర్ఎస్ పాలన, సబ్బండ కులాల సంక్షేమం అభివృద్ధి కోసం కృషిచేసి, వారి జీవితాల్లో వెలుగులు నింపామని వెల్లడించారు. జయశంకర్ ఆకాంక్షలకు, ఆశయాలకు అనుగుణంగా తన పాలన కొనసాగిందని అన్నారు. తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అని పదేపదే జయశంకర్ నినదించారని చెప్పుకొచ్చారు.జయశంకర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి..జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా, ఎంతటి త్యాగాలకైనా ఓర్చి తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు బీఆర్ఎస్ కంకణబద్ధమై ఉందని కేసీఆర్ పునరుద్ఘాటించారు. గడచిన రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో, ఆయన ఆశయాలు గాడి తప్పుతున్నాయని,సాగాలని పిలుపునిచ్చారు.

### అసేతు హిమాచలం యోగా చైతన్యం..

# '20 ఏళ్లనాటి ఫ్లెక్సిబిలిటీ నాది'

**అమరావతి:**హిమాలయాల ఉత్తర శిఖరాల నుంచి హిందూ మహాసముద్రపు దక్షిణ తీరాల వరకు ఆదివారం దేశమంతా యోగా చైతన్యంతో పులకించిపోయింది. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత్‌తో పాటు ప్రపంచ వ్యాప్తంగా 190 దేశాల్లో కోట్లాది మంది యోగాసనాల్లో లీనమయ్యారు. వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి యోగా ఎంతో మేలు చేస్తుందని, ఇది ప్రపంచం మొత్తాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ ఏడాది 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా' అనే ప్రత్యేక థీమ్‌తో ప్రపంచవ్యాప్తంగా ఈ వేడుకలు జరిగాయి. కేవలం జీవనకాలాన్ని పెంచడమే కాకుండా, శారీరక, మానసిక దృఢత్వంతో కూడిన నాణ్యమైన జీవనాన్ని అందించడమే ఈ థీమ్ యొక్క ముఖ్య ఉద్దేశం.వయసు



పెరిగినంత మాత్రాన మనిషిలోని సామర్థ్యం, శక్తి సామర్థ్యాలు తగ్గిపోకూడదని, నిరంతర ఎదుగుదలకు యోగా ఒక అద్భుతమైన మార్గమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దేశప్రజలను, ప్రపంచ మానవాళిని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ ఏడాది ఎంచుకున్న 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా'అనే అంశం కేవలం వృద్ధులకు మాత్రమే పరిమితం కాదని, ఇది ప్రతి ఒక్కరిలో జీవితకాల ఆరోగ్య చైతన్యాన్ని నింపాలని ఆయన ఆకాంక్షించారు. వేలాది మంది ఉత్సాహవంతులతో కలిసి ఆయన యోగాసనాలు వేస్తూ దేశప్రజల్లో స్ఫూర్తిని నింపారు. 2014లో ఐక్యరాజ్యసమితిలో ప్రధాని మోదీ తెచ్చిన ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతు తెలపడంతో ప్రారంభమైన ఈ గ్లోబల్ జర్నీ, నేడు ప్రపంచ సంక్షేమ ఉద్యమంగా మారింది.ప్రపంచాన్ని ఏకం చేస్తున్న యోగా శక్తిభౌగోళిక సరిహద్దులు, సంస్కృతీ సంప్రదాయాల విభేదాలను అధిగమించి మానవాళిని ఏకం చేసే గొప్ప శక్తి యోగాకు ఉందని ప్రధాని మోదీ కొనియాడారు. "భారతదేశంలో హిమాలయ శిఖరాల నుంచి నిండిపోయింది.

# హోర్మూజ్‌పై ట్రంప్ సంచలన ప్రకటన..

### చర్చలు విఫలమైతే ఇరాన్‌కు కొత్త అల్టిమేటం!



**అమెరికా:** అమెరికా ఇరాన్ మధ్య చర్చలు మళ్లీ బెడిసికొట్టేలా కనిపిస్తున్నాయి. ఇరాన్ ఇప్పటికే హోర్మూజ్ జలసంధిని మూసివేసినట్లు ప్రకటించింది. అమెరికా కాల్పుల విరమణ ఒప్పందాన్ని పూర్తిగా ఉల్లంఘించింది అంటూ ఇరాన్ చెబుతోంది. అమెరికా మాత్రం ఇరాన్ వ్యాఖ్య లను ఖండిస్తోంది. ఈ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. హోర్మూజ్ జలసంధి నుంచి ప్రయాణించే నౌకలపై తాము ఎలాంటి టోల్ వసూలు చేయమని, చర్చలు విఫలమైతే వసూలు చేస్తామంటూ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు.అమెరికా - ఇరాన్ మధ్య శాంతి ఒప్పంద చర్చలు మొదలవుతున్న సమయంలో ట్రంప్ ఓ అల్టిమేటం జారీ చేశారు. వంద రోజులకు పైగా సాగిన యుద్ధంలో ఇరు దేశాలు నష్టపోయాయి. మొత్తానికి ఎట్టకేలకు శాంతి ఒప్పందం కుదరడంతో ప్రపంచ దేశాలు ఊపిరి పీల్చుకున్నాయి. ఆదివారం నుంచి స్విట్జర్లాండ్ వేదికగా అమెరికా - ఇరాన్ మధ్య శాంతి ఒప్పంద చర్చలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.అమెరికా - ఇరాన్ మధ్య 60 రోజుల తాత్కాలిక కాల్పుల ఒప్పందం జరిగింది. ఈ గడువులోపు ఇరు దేశాల మధ్య శాశ్వత ఒప్పందం కుదరాలి. ముఖ్యంగా అణు చర్చలు సఫలమవ్వాలి. ఈ చర్చలు విఫలమైతే మళ్లీ కథ మొదటకే వస్తుంది. ఈ నేపథ్యంలో తాత్కాలిక కాల్పుల విరమణ సమయంలోనూ, ఆ గడువు ముగిసిన తర్వాత కూడా హోర్మూజ్ జలసంధి నుంచి ప్రయాణించే నౌకలపై ఎలాంటి టోల్ వసూలు చేయబోమని డొనాల్డ్ ట్రంప్ తెలిపారు.

సోమవారం, జూన్ 22 2026

PRGI No: TGBIL/25/A0046
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక



## యోగ సాధన చేయండి..ఆరోగ్యంగా ఉండండి జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పరంధామరెడ్డి





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాల జ్యోతి):** యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఎం.పరంధామరెడ్డి అన్నారు. జిల్లా ఎన్‌సీసీ యూనిట్ జిల్లా యువజన క్రీడా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పాల్వంచ మినీ స్టేడియంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పరంధామరెడ్డి మాట్లాడుతూ యోగాను ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా అత్యంత ప్రభావవంతమైన సాధనమని అన్నారు.ఎన్‌సీసీ జిల్లా కో-ఆర్డినేటర్, టిటిడబ్ల్యూఆర్‌జేసీ కొత్తగూడెం ప్రిన్సిపాల్ అనురాధ మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వారసత్వమని పేర్కొన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా యోగా ప్రాధాన్యత మరింత పెరిగిందని యోగాను క్రమం తప్పకుండా ఆచరించడం ద్వారా శారీరక మానసిక దృఢత్వంతో పాటు వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ఎన్‌సీసీ 11వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ ఎస్.కె.భద్రా మాట్లాడుతూ యోగాను కేవలం ఒక రోజు కార్యక్రమంగా కాకుండా ప్రతిరోజూ ఆచరించాలని సూచించారు. ముఖ్యంగా యువత విద్యార్థులు యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవరుచుకోవచ్చని తెలిపారు.సుమారు 400 మంది యువత క్రీడాకారులు ఎన్‌సీసీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యోగా సాధన చేశారు.ఈ కార్యక్రమంలో యోగా నిపుణుల ఆధ్వర్యంలో వివిధ యోగా ఆసనాలు ప్రాణాయామాలు ధ్యాన ప్రక్రియలను నిర్వహించారు. యోగా ద్వారా శరీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత ఏకాగ్రత పెంపొందుతాయని ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని పాల్గొన్న వారికి వివరించారు. ఈ కార్యక్రమంలోఉత్సాహంగా ప్రభావవంతమైన సాధనమని అన్నారు. టిటిడబ్ల్యూఆర్‌జేసీ కొత్తగూడెం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ, డీవీ నవభారత్, ఓటీపీఎస్, కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్, సింగరేణి విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే కేటీపీఎస్, ఏడీఈ, ఎన్‌సీసీ అధికారులు, వైద్య నిపుణులు, క్రీడా కోచ్‌లు కళ్యాణ్, డేనియల్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పర్యావరణ హితం లక్ష్యంగా సీడ్ బాల్స్ కు రూప కల్పన




**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి)వివిధ రకాల విత్తనాలతో** ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్(ఐ ఎస్ జి ఎఫ్) భద్రాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలోఆదివారం సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.చుంచుపల్లి మండలం ఎల్ఐసి ఆఫీస్ వెనక ఎస్ జి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఏస్కె.జరీనాబీ నివాసంలో పర్యావరణహితం కోసం రానున్న వర్షాకాలంలో ఎక్కడైతే కొండలు గుట్టలు అటవీ ప్రాంతాల్లో మొక్కల సంఖ్య తక్కువగా ఉందో ఆ ప్రాంతంలో ఈ సీడ్ బాల్స్ ను వెదజల్లే విధానంతో వేయడం ద్వారా తిరిగి మొక్కలు మొలకెత్తి వృక్షాలుగా మారే అవకాశం ఉన్నందున ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసిం, జిల్లా కోఆర్డినేటర్ జ్యోతి రాణి, జిల్లా కోశాధికారి సమ్మయ్య, జాయింట్ సెక్రటరీ కళ్యాణి, ఉమెన్స్‌గిల్డ్ జిల్లా కోశాధికారి సోనా, ఎస్ జీ ఎఫ్ జిల్లా బాధ్యులు నసీం పాషా,శనగ రాంచందర్ రావు, ఖాదర్ మోహినుద్దీన్, చుంచు అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని స్ఫూర్తితో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలుబిజెపి వరంగల్ జిల్లా ప్రభారీ కొండపల్లి శ్రీధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



**వరంగల్, విశాలజ్యోతి:** భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపు స్ఫూర్తితో వరంగల్ జిల్లా శివనగర్ మండలంలో మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ప్రభారీ కొండపల్లి శ్రీధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ గార్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నాయకులు, స్థానికులతో కలిసి వారు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ గారి నిరంతర కృషి వల్లే ఐక్యరాజ్యసమితి యోగాకు అంతర్జాతీయ గుర్తింపునిచ్చిందని కొనియాడా రు. నేడు ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది భారతీయ సంస్కృతి అయిన యోగాను జీవనశైలిగా మార్చుకున్నారని తెలిపారు. ప్రస్తుత ఒత్తిడితో కూడిన ఆధునిక జీవనశైలిలో ప్రతి ఒక్కరికీ యోగా ఎంతో అవసరమని, యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, అది మానసిక ప్రశాంతతను, శారీరక దృఢత్వాన్ని ఇచ్చే ఒక సంపూర్ణ జీవన విధానమని ఆయన కొనియాడారు. ప్రతిరోజూ యోగా సాధన చేయడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని, మానసిక ఉల్లాసం కలుగుతుందని స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితిలో యోగా దినోత్సవ తీర్మానాన్ని ప్రవేశపెట్టి, 175 కంటే ఎక్కువ దేశాల మద్దతు కూడగట్టిన ఘనత మోడీ గారిదే. ప్రధాని మోడీ గారు స్వయంగా యోగా సాధకుడై, తన కఠినమైన పని దినాల్లోనూ యోగా ద్వారానే శక్తిని పొందుతూ దేశ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.గార్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నాయకులు, స్థానికులతో కలిసి వారు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ గారి నిరంతర కృషి వల్లే ఐక్యరాజ్యసమితి యోగాకు అంతర్జాతీయ గుర్తింపునిచ్చిందని కొనియాడా రు. నేడు ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది భారతీయ సంస్కృతి అయిన యోగాను జీవనశైలిగా మార్చుకున్నారని తెలిపారు. ప్రస్తుత ఒత్తిడితో కూడిన ఆధునిక జీవనశైలిలో ప్రతి ఒక్కరికీ యోగా ఎంతో అవసరమని, యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, అది మానసిక ప్రశాంతతను, శారీరక దృఢత్వాన్ని ఇచ్చే ఒక సంపూర్ణ జీవన ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, మాచర్ల దీన్ దయాల్, బిజెపి జిల్లా నాయకులు బైరి శ్యాం సుందర్, అంకాల జనార్ధన్ మెంగాని నరేష్, ఇనుముల అజయ్ మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యంయోగాతో ఆరోగ్యవంతమైన జీవన విధానం సాధ్యం అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్



**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** ఆరోగ్యమే మహాభాగ్యమని యోగాతో ఆరోగ్యవంతమైన జీవన విధానం సాధ్యమవుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం ప్రగతి మైదానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. యోగా అనేది భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన గొప్ప జీవన విధానమని పేర్కొన్నారు. నిత్యం యోగా సాధన చేయడం ద్వారా శారీరక దృఢత్వం మానసిక ప్రశాంతత ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నారు. ప్రస్తుతం మారుతున్న జీవనశైలిలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని సూచించారు. యువత మహిళలు విద్యార్థులు ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినో త్సవం ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించే వేదికగా నిలుస్తోందని పేర్కొంటూ ప్రజలందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి తుకారం రాథోడ్, ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ రాజేందర్, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ అరుణ, మెడికల్ ఆఫీసర్ అండ్ డిప్యూటీ డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్ ఫర్ యోగ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ మహేష్, ఆయుష్ యోగ ఇన్స్ట్రక్టర్స్ మేల్ అండ్ ఫిమేల్ రమేష్ బాబు, కమలా రాణి, ప్రమీల, లక్ష్మి, సునీత, ఆయుష్ డిపార్ట్మెంట్ మెడికల్ ఆఫీసర్స్, ఫార్మసిస్ట్ అదర్ డిపార్ట్మెంట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న పాదయాత్రకు ప్రత్యేక పాట ప్రోమో విడుదల చేసిన మల్లన్న.




**హైదరాబాద్, విశాలజ్యోతి :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న చేపట్టనున్న పాదయాత్రకు ప్రత్యేకంగా రూపొందించిన పాటకు సంబంధించిన ప్రోమోను పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ పాటను పెద్దపల్లి రాజన్న రచన అందివ్వగా,మెదక్ జిల్లా టిఆర్పి పార్టీ అధ్యక్షులు ఇమాపురం యాదగిరి గౌడ్ నిర్మాతగా వారి ఆధ్వర్యంలో తీసుకొచ్చారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న ఈ పాట యొక్క ప్రోమోను విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని యాదగిరి గౌడ్‌ను అభినందించారు. ఈ పాట పాదయాత్రకు ప్రజల్లో మరింత ఉత్సాహం నింపడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేములవాడ మదన్మోహన చారి, రాష్ట్ర కార్యదర్శులు నగేష్ ముదిరాజ్, కొమ్ముల ప్రవీణ్ రాజ్, నరసింహ, మురళి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జెడ్పిహెచ్ఎస్ స్కూల్ లో ఘనంగా యోగ దినోత్సవం



**ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి విశాలజ్యోతి, దంతాలపల్లి:** దంతాలపల్లి మండలం పరిధిలోని పెద్దముప్పారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినో త్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా పాఠశాల విద్యార్థులచే యోగ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి మాట్లాడుతూ 2015 జూన్ 21 నుండి మొదటి సారి అంతర్జాతీయం గా నిర్వహించడం ప్రారంభమైనదన్నారు జూన్ 21న అత్యధిక పగటి సమయం ఉండటం వల్ల అంతర్జాతీయ యోగ దినోత్సవం గా నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఈ రోజే కాకుండా ప్రతి రోజు క్రమం తప్పకుండా యోగ చేయడం వల్ల శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా జీవిస్తారన్నారు. తద్వారా ఆరోగ్య కరమైన సమాజం తయారవుతుందని తెలిపారు .పిల్లలు రోజు విధిగా యోగ చేయడం వల్ల ఆరోగ్యం తో పాటు జ్ఞాపక శక్తి కూడా అభివృద్ధి చెంది చదువులో బాగా రాణిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ఉపాధ్యాయులు శంకరయ్య లింగయ్య ఆయుర్వేద వైద్యాధికారి డా.విజయందర్ ఫార్మాసిస్ట్ రమేష్ ఆయుష్ యోగ శిక్షకులు అనిల్ హాస్టల్ ఈ సందర్భం గా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినో త్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా పాఠశాల విద్యార్థులచే యోగ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి మాట్లాడుతూ 2015 జూన్ 21 నుండి మొదటి సారి అంతర్జాతీయం గా నిర్వహించడం ప్రారంభమైనదన్నారు జూన్ 21న అత్యధిక పగటి సమయం ఉండటం వల్ల అంతర్జాతీయ యోగ దినోత్సవం గా నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఈ రోజే కాకుండా ప్రతి రోజు క్రమం తప్పకుండా యోగ చేయడం వల్ల శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా జీవిస్తారన్నారు. తద్వారా ఆరోగ్య కరమైన సమాజం తయారవుతుందని తెలిపారు .పిల్లలు రోజు విధిగా యోగ చేయడం వల్ల ఆరోగ్యం తో పాటు జ్ఞాపక శక్తి కూడా అభివృద్ధి చెంది చదువులో బాగా రాణిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలోదినోత్సవం గా నిర్ణయించడం జరిగిందని పాఠశాల ఇంచార్జి ఉపాధ్యాయులు శంవిద్యార్థులచేవార్డెన్ మహేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల గుడిసెలు కూల్చివేయడం సరికాదు

**సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా )ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి**



**హనుమకొండ, విశాలజ్యోతి:** హనుమకొండ జిల్లా గుండ్ల సింగారంలో నిరుపేదలు ఏర్పాటు చేసుకున్న గుడిసెలను కూల్చడం సరికాదని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. గత ఐదేళ్ళుగా నివాసం ఉంటున్న 350 కుటుంబాల పేదలను నిరాశ్రయులు చేసి వేల రూపాయలను నష్టపరిచిన ప్రభుత్వ చర్య దుర్మార్గపూరితమని వారు ఆ ప్రకటన లో ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం 5 గంటలకు హనుమకొండ ఆర్డీవో వెంకటేష్ ఆధ్వర్యంలో రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది సుమారు 200 మంది పోలీసుల బందోబస్తుతో గుడిసెల తొలగింపు ప్రక్రియ చేపట్టటం నిరుపేదల ఏడుపులు, పెడబొబ్బెలతో యుద్ధ వాతావరణం నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ నాయకులు, గుడిసె వాసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా తమకు కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయని, అడ్డుకుంటే లీగల్ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు హెచ్చరించటం, గుడిసె వాసులు ఈ దేశ పౌరులు కాదా అని ప్రశ్నించారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన పోలీసులు ,రెవెన్యూ సిబ్బంది ఐదు జేసీబీలతో సుమారు 350 గుడిసెలను నేలమట్టం అనాగరిక చర్య. గత ఐదు సంవత్సరాలుగా తమ స్తోమతకు తగ్గట్లుగా ఇక్కడే స్థిర నివాసం ఏర్పరచుకొని ఆధార్ కార్డు, రేషన్ కార్డు కలిగి జీవిస్తున్నామని, తమను ఇప్పటికిప్పుడు బయటికి పొమ్మంటే ఎక్కడికి పోవాలని, గుడిసె వాసుల కన్నీటికీ బదులు ఎవరు చెప్తారని అన్నారు.నిన్న ఉదయం 5 గంటలకు ఇండ్ల కూల్చివేతను అడ్డుకున్న సిపిఐ నాయకులను, కార్యకర్తలను 40 మందిని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో అక్రమంగా నిర్బంధిచటం అప్రజాస్వామికమని తెలిపారు. మమ్మల్ని చంపినా ఇక్కడి నుంచి కదిలేది లేదని 'ఐదేళ్లుగా గుడిసెలు వేసుకొని ఉంటున్నామని,పిల్లలు ఇక్కడి నుంచే బడికి వెళ్తున్నారని నిర్వాసితులైన పేదలు అడిగే ప్రశ్నకు సమాధానం జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు, ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిన్న అధికారులు ఇక్కడికి వచ్చినప్పటికీ ఎలాంటి ఇన్ఫర్మేషన్ ఇవ్వలేదని ముందస్తు సమాచారం లేకుండా ఇలా చేయడం ఏమిటని అన్నారు. నిన్న ఉ.4 గం.కే అధికారులు రాగా పిల్లలు ఉన్నారని చెప్పినా వినిపించుకోలేదని, మహిళలం అని చూడకుండా నెట్టేవేయటం ప్రజా పరిపాలన అంటే ఇదేనా ?అని అన్నారు. పేదలు ఇంట్లో ఉండగానే రేకులు కూలగొట్టడం, ఇండ్లను నేలమట్టం చేయటం చుసిన పేదలు మమ్మల్ని ఇక్కడే చంపండి. కదిలేదు లేదు' అంటూ చేసిన ఆర్తనాదాలు, ఆవేదన అరణ్య రోదనగానే మిగిలిందన్నారు.అధికారులు పేదలకు నిలువనీడ లేకుండా కూల్చినా మండుటెండలోనే గుడిసెలు తొలగించిన ప్రాంతంలోనే పేదల నివాసాలు కోల్పోయిన కుటుంబాలలోని చిన్నారులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తమకు ప్రత్యామ్నాయ నివాసం కల్పించాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నా సమాధానం ఎవరు చెప్తారని అన్నారు.తమ గుడిసెలను కూల్చి వేసినా తాము ఆ భూమి వదలబోమని పోరాడుతున్న వారికి మా సీపిఐ (ఎంల్)మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ మద్దతుగా ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని అర్హులైన గుడిసె వాసులందరికీ పట్టాలు ఇవ్వాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ కమిటీ కోరుతుంది.

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను ఉపయోగించుకువాలి



**- చైతన్యం చేయడం కోసం గో టు విలేజ్ కార్యక్రమం ప్రతి మాదిగ విద్యార్థి చదవాలి ప్రతి మాదిగ యువత ఉద్యోగం సాధించాలి నల్ల చంద్ర స్వామి మాదిగ, ఏం ఎస్ పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు**

**యాదాద్రి భువనగిరి జిల్లా, విశాలజ్యోతి:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారిపిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఏం ఎస్ పి , ఏం ఎస్ ఎఫ్ అనుబంధ సంఘాల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏం ఎస్ పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగపాల్గొని మాట్లాడుతూమందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను గ్రామాలలో చదువుకున్న విద్యార్థులు, నిరుద్యోగులు ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించేలా చైతన్య పరచడంతో పాటు, జాతి ఆత్మగౌరవ పతాకమైన ఎమ్మార్పీఎస్ దిమ్మెలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకొని, జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున పండగ వాతావరణం లో చేపట్టాలని తెలియజేస్తూ గో టు విలేజ్ కార్యక్రమం సందర్భంగా ఉన్న ప్రతి గ్రామాలలో జాతిని సంఘటితం చేస్తూ ప్రచారాలలో పాల్గొని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు. నూతన ఎమ్మార్పియస్,ఎంఎస్పీ, ఎమ్మెస్సెఫ్ గ్రామశాఖలను ఎన్నుకోవడం జరిగింది. దండోరా ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఎర్ర జాన్సన్ మాదిగ అన్న గారి జీవిత భాగస్వామిగారిని గౌరవంతో ఎమ్మార్పియస్ పక్షానా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కందుల నర్సింగ రావ్ మాదిగ,పట్టణ అధ్యక్షులు పుల్లూరి రవి మాదిగ, విహెచ్ పియస్ జిల్లా నాయకులు జాలపు సిద్దారెడ్డి, ముక్క స్వామి మాదిగ,భైరపాక ఇసాక్ మాదిగ, పర్రె ప్రభాకర్ మాదిగ,ఎర్ర మధు మాదిగ,ఎర్ర మహేష్ మాదిగ, గ్యార శ్రీకాంత్ మాదిగ, బొల్లం కరుణాకర్ మాదిగ ఎర్ర సురేష్ మాదిగ, మద్దూరి మధుకర్ మాదిగ,ఇంజ రాము మాదిగ,ఎర్ర మహేందర్ మాదిగ,ఎర్ర సుదర్శన్ మాదిగ,గ్యార సాయి మాదిగ,మద్దూరి సందీప్ మాదిగ,ఎర్ర రాజశేఖర్ మాదిగ,ఎర్ర చంద్రశేఖర్ మాదిగ,తాండ్ర సంపత్ మాదిగ, ఎర్ర ప్రవీణ్ మాదిగ విజయ్ మాదిగ,గ్యారా పరుశరాములు మాదిగ, ఎర్ర ఆనంద్ మాదిగ, మోత్కూపల్లి రాజు మాదిగ,ఎర్ర అనిల్ మాదిగ,గొల్లపల్లి ప్రసాద్ రావ్ మాదిగ,గొల్లపల్లి అశోక్ మాదిగ ఎర్ర అఖిల్ మాదిగ,మోత్కూపల్లి సహర్ష్ మాదిగ,గ్యార భరణ్ మాదిగ,గ్యార పవన్ మాదిగ,గ్యార అవినాష్ మాదిగ ,బొల్లం చరణ్ మాదిగ,గంపల లోకేష్ మాదిగ ,ముద్దేపాక నల్ల చంద్ర స్వామి మాదిగపాల్గొని మాట్లాడుతూమందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను గ్రామాలలో చదువుకున్న విద్యార్థులు, నిరుద్యోగులు ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించేలా చైతన్య పరచడంతో పాటు, జాతి ఆత్మగౌరవ పతాకమైన ఎమ్మార్పీఎస్ దిమ్మెలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకొని, జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున పండగ వాతావరణం లో చేపట్టాలని తెలియజేస్తూ గో టు విలేజ్ కార్యక్రమం సందర్భంగా ఉన్న ప్రతి గ్రామాలలో జాతిని సంఘటితం చేస్తూ ప్రచారాలలో పాల్గొని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ముందుకు కొన కరణ్ మాదిగ,ముద్దేపాక కార్తీక్ మాదిగ,ముద్దేపాక కౌశిక్ మాదిగ,చీటకోరు రాజ్ మాదిగ,మద్దూరి మాణితేజ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

PRGI No: TGBIL/25/A0946
సమగ్ర తెలుగు దినపత్రిక

# రాజ్యాధికార సమరభేరి సభ పోస్టర్ ఆవిష్కరణ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, విశాలజ్యోతి:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఈరోజు భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్‌లో జూలై 5న నిర్వహించనున్న "రాజ్యాధికార సమరభేరి" సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం రవి పటేల్ మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల అభ్యున్నతి కోసం రాజ్యాధికారమే లక్ష్యంగా తీన్మార్ మల్లన్న నిరంతరం పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఆ పోరాటానికి మద్దతుగా నిర్వహించనున్న రాజ్యాధికార సమరభేరి సభకు భూపాలపల్లి జిల్లా నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని పిలుపు నిచ్చారు. ప్రతి పేదవానికి కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య, వైద్యం అందాలని, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల జీవితాల్లో మార్పు రావాలంటే ప్రజలంతా ఈ సభకు హాజరై తమ మద్దతు తెలియజేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం అనేక మంది త్యాగాల ఫలితంగా ఏర్పడిందని, అయితే ప్రస్తుతం కొందరి చేతుల్లో నలిగిపోతోందని అన్నారు. రెడ్డి, వెలమ ఆధిపత్య రాజకీయాలకు ముగింపు పలికి, బహుజన వర్గాలకు రాజ్యాధికారం సాధించేందుకు "రాజ్యాధికార సమరభేరి" మోగించాల్సిన అవసరం ఉందని రవి పటేల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోటపోతుల సమ్మయ్య, మడే సంతోష్, జినుకల శ్రీను, అశోక్, కృష్ణ ప్రశాంత్, శ్రీపతి, భద్రయ్య, రంజిత్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ గారి జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకం




**తొర్రూరు, విశాలజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేసిన నిత్య కృషివలుడు ఆచార్య ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ గారి వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రంలోని జయశంకర్ విగ్రహం వద్ద తొర్రూర్ డివిజన్ కమిటీ జనసేన పార్టీ ఆధ్వర్యంలో వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జయశంకర్ గారి జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని వారి ఆశయాలను సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పల్లెర్ల రమేష్, మండల పార్టీ నాయకులు కుంభం మహేష్ కుమార్ గౌడ్, చింతల మధు, జక్కుల శంకర్, గట్ల సతీష్, జాలిగామ శోభన్ తదితరులు పాల్గొన్నారు

# థైరాయిడ్ సమస్యలు ఉన్నవారికి మేలు చేసే ఆహారాలు ఇవే..



థైరాయిడ్ గ్రంథి పరిమాణంలో చిన్నదైనా శరీరంలోని అనేక ముఖ్యమైన ప్రక్రియలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. జీవక్రియ (మెటబాలిజం), శక్తి స్థాయిలు, గుండె ఆరోగ్యం, శరీర ఉష్ణోగ్రత, మానసిక స్థితి, జుట్టు ఆరోగ్యం, హార్మోన్ల సమతుల్యత వంటి అంశాలు థైరాయిడ్ పనితీరుపై ఆధారపడి ఉంటాయి. థైరాయిడ్ సక్రమంగా పనిచేయాలంటే కొన్ని ముఖ్యమైన పోషకాలు శరీరానికి తగిన మోతాదులో అందడం అవసరం. ఈ పోషకాల లోపం థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తి, వినియోగం, క్రియాశీలతపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. సెలీనియం థైరాయిడ్ గ్రంథిని రక్షించడంలో, థైరాయిడ్ హార్మోన్లను క్రియాశీల రూపంలోకి మార్చడంలో సహాయపడుతుంది. బ్రెజిల్ నట్స్, ట్యూనా చేప, సన్‌ఫ్లవర్ గింజలు, మష్రూమ్స్‌లో ఇది సమృద్ధిగా లభిస్తుంది.

**అయోడిన్, ఐరన్, జింక్..** అయోడిన్ థైరాయిడ్ హార్మోన్ల తయారీకి అత్యంత అవసరమైన ఖనిజం. అయోడైజ్డ్ ఉప్పు, సముద్రపు పచ్చి మొక్కలు (సీ వీడ్), రొయ్యలు, కాడ్ చేప, గుడ్లు మంచి వనరులు. ఐరన్ శరీరం థైరాయిడ్ హార్మోన్లను సమర్థవంతంగా వినియోగించకోవడంలో సహకరిస్తుంది. రాజగిరా (అమరాంత్), గుమ్మడికాయ గింజలు, గుడ్డు పచ్చసొన, ఆకుకూరల్లో ఇది ఎక్కువగా ఉంటుంది. జింక్ థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తికి తోడ్పడటంతోపాటు రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. శనగలు, గుమ్మడికాయ గింజలు, జీడిపప్పు, హెంప్ గింజలు, ఓయిస్టర్ల ద్వారా జింక్ పొందవచ్చు. టైరోసిన్ అనే అమైనో ఆమ్లం థైరాయిడ్ హార్మోన్ల తయారీలో ఉపయోగపడుతుంది. గుడ్లు, చికెన్, చేపలు, పనీర్, నువ్వుల గింజలు టైరోసిన్‌కు మంచి మూలాలు.

**విటమిన్ డి, ఎ, బి విటమిన్లు..** విటమిన్ డి థైరాయిడ్ పనితీరుపై ప్రభావం చూపడంతోపాటు రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తుంది. సాల్మన్, సార్డిన్ చేపలు, గుడ్డు పచ్చసొన, యూవీ కిరణాలకు గురిచేసిన మష్రూమ్స్, ఫోర్టిఫైడ్ పాల ఉత్పత్తుల్లో ఇది లభిస్తుంది. మెగ్నీషియం క్రియారహిత థైరాయిడ్ హార్మోన్లను క్రియాశీల రూపంలోకి మార్చడంలో సహాయపడుతుంది. బాదం, పాలకూర, అవకాడో, బ్లాక్ బీన్స్, గుమ్మడికాయ గింజలు మంచి వనరులు. విటమిన్ ఎ థైరాయిడ్ హార్మోన్ల జీవక్రియను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. చిలగడదుంపలు, క్యారెట్లు, ఎర్ర క్యాప్సికం, కాలేయం (లివర్)లో ఇది సమృద్ధిగా ఉంటుంది. బి-విటమిన్లు శక్తి ఉత్పత్తి, జీవక్రియ ప్రక్రియలకు అవసరం. పనితీరుపై ఆధారపడి ఉంటాయి. థైరాయిడ్ ఇవి థైరాయిడ్ నియంత్రించే ముఖ్యమైన శారీరక విధులకు మద్దతు ఇస్తాయి. న్యూట్రిషనల్ ఈస్ట్, పప్పుధాన్యాలు, సాల్మన్ చేప, ఆకుకూరల్లో బి-విటమిన్లు లభిస్తాయి. అయితే ఈ పోషకాలు థైరాయిడ్ ఆరోగ్యానికి ఉపయోగకరమైనప్పటికీ, ఇప్పటికే థైరాయిడ్ సంబంధిత సమస్యలు ఉన్నవారు లేదా ఆహారంలో పెద్ద మార్పులు చేయాలనుకునే వారు వైద్య నిపుణుల సలహా తీసుకోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు

# రోజూ కాకుండా అప్పుడప్పుడు పొగ తాగినా నష్టమే.. ఏమీ కాదని అనుకోవద్దు.. వైద్యుల హెచ్చరిక

ధూమపానం ఆరోగ్యానికి హానికరం అని అందరికీ తెలిసిన విషయమే. అయితే చాలా మంది రోజూ సిగరెట్లు తాగే వారికే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, అప్పుడప్పుడు మాత్రమే సిగరెట్ తాగితే పెద్దగా హాని ఉండదని భావిస్తుంటారు. కానీ అరుదుగా లేదా సామాజిక సందర్భాల్లో మాత్రమే ధూమపానం చేసినా శరీరంపై ప్రతికూల ప్రభావాలు కనిపిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇటీవల వెలువడిన పరిశోధనలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. పొగాకు పొగలో 7 వేలకుపైగా రసాయనాలు ఉంటాయి. వీటిలో అనేక క్యాన్సర్ కారకాలు, విషపూరిత పదార్థాలు కూడా ఉంటాయి. రోజూ ధూమపానం చేసే వారితో పోలిస్తే అప్పుడప్పుడు సిగరెట్ తాగే వారి పొగాకు మోతాదు తక్కువగా ఉంటుంది. అయితే ఈ హానికర పదార్థాల ప్రభావాన్ని శరీరం వేరు చేసి గుర్తించదు. తక్కువ మోతాదులోనైనా పొగాకు పొగ శరీర అవయవాలపై ప్రభావం చూపిస్తుంది.



**గుండె, రక్తనాళాలపై ప్రభావం..** ధూమపానం వల్ల అత్యంత త్వరగా ప్రభావితమయ్యే వ్యవస్థల్లో గుండె, రక్తనాళాల వ్యవస్థ ఒకటి. సిగరెట్ తాగిన కొద్ది నిమిషాల్లోనే నికోటిన్ రక్తనాళాలను కుచించికుపోయేలా చేస్తుంది. గుండె వేగం పెరగడంతోపాటు రక్తపోటు కూడా అధికమవుతుంది. మరోవైపు కార్బన్ మోనాక్సైడ్ రక్తంలో ఆక్సిజన్ మోతాదును తగ్గించి గుండెపై అదనపు భారం మోపుతుంది. పరిశోధనల ప్రకారం రోజుకు కొన్ని సిగరెట్లు మాత్రమే తాగే వారిలో కూడా గుండె జబ్బుల ప్రమాదం ధూమపానం చేయని వారితో పోలిస్తే గణనీయంగా ఎక్కువగా ఉంటుంది. అప్పుడప్పుడు ధూమపానం చేయడం వల్ల గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అలాగే రక్తనాళాల లోపలి పొర దెబ్బతినడం, ధమనుల్లో అడ్డంకులు వేగంగా ఏర్పడటం, రక్తం గడ్డకట్టే అవకాశం పెరగడం వంటి మార్పులు సంభవిస్తాయి. ఈ సమస్యలు మొదట్లో ఎలాంటి లక్షణాలు కనిపించకుండానే ప్రారంభమయ్యే అవకాశం ఉంటుంది.

**ఊపిరితిత్తులు సైతం..** ఊపిరితిత్తులు కూడా ప్రతి సారి పొగ పీల్చినప్పుడు నేరుగా ప్రభావితమవుతాయి. అప్పుడప్పుడు ధూమపానం చేసినా శ్వాసనాళాల్లో వాపు, చికాకు ఏర్పడుతాయి. దీర్ఘకాలిక దగ్గు, శ్వాసలో గురక, శారీరక శ్రమ సమయంలో ఆయాసం, తరచూ శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు వంటి సమస్యలు కనిపిస్తాయి. అంతేకాకుండా కాలుష్య కారకాలు, సూక్ష్మజీవులను తొలగించే ఊపిరితిత్తుల సహజ రక్షణ వ్యవస్థ కూడా బలహీనపడుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔూ) అంచనాల ప్రకారం, పొగాకు వినియోగం ప్రపంచవ్యాప్తంగా నివారించగలిగే మరణాలకు ప్రధాన కారణాల్లో ఒకటిగా ఉంది. ప్రతి ఏడాది 80 లక్షలకు పైగా మరణాలు పొగాకు కారణంగానే సంభవిస్తున్నాయి. కాలక్రమేణా ఈ నష్టం పేరుకుపోయి అసాధారణ కణాల పెరుగుదలకు దారితీసే అవకాశం ఉంటుంది.

**అప్పుడప్పుడు స్మోక్ చేసినా క్యాన్సర్ వచ్చే ప్రమాదం..** ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రపంచంలో అత్యంత సాధారణ, ప్రాణాంతక క్యాన్సర్లలో ఒకటిగా కొనసాగుతోంది. పరిశోధనల ప్రకారం అప్పుడప్పుడు మాత్రమే ధూమపానం చేసే వారిలో కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం, ఎప్పుడూ ధూమపానం చేయని వారితో పోలిస్తే ఎక్కువగా ఉంటుంది. అంతేకాకుండా ఆహారనాళం, ఇతర అవయవాల క్యాన్సర్లతో కూడా పొగాకు వినియోగానికి సంబంధం ఉన్నట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. చాలామంది తమను తాము సోషల్ స్మోకర్స్ గా భావిస్తూ తాము వ్యసనానికి గురికాలేదని అనుకుంటారు. కానీ నికోటిన్ ప్రపంచంలో అత్యంత వ్యసన పరచే పదార్థాల్లో ఒకటి. పదేపదే నికోటిన్‌కు గురికావడం వల్ల మెదడులో బహుమతి, ఆధారపడే వ్యవస్థలకు సంబంధించిన మార్గాల్లో మార్పులు చోటుచేసుకుంటాయి. మొదట స్నేహితులతో లేదా ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే ప్రారంభమైన ధూమపానం, క్రమంగా రోజువారీ అలవాటుగా మారే ప్రమాదం ఉంటుంది.

సోమవారం, జూన్ 22 2026

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక



# 2018-19లో 5.32 కోట్ల ప్రయాణికులు ప్రస్తుతం 1.29 కోట్లకు పరిమితం

**హైదరాబాద్:** ఒకప్పుడు హైదరాబాద్ మహా నగరంలో ప్రజా రవాణా అంటే మొదట గుర్తుకువచ్చేది ఎంఎంటీఎస్? రైళ్లు. అవి లోకల్?గా నడుస్తూ ప్రజలకు అద్భుతమైన సేవలను అందించేవి. ఇతర ప్రాంతాల నుంచి హైదరాబాద్?కు వచ్చిన వారికి ఇవి లోకల్?గా వెళ్లేందుకు ఎంతో సహాయపడేవి. ఒక్క మాటలో చెప్పాలంటే ఇవి ప్రజా రవాణాలో కీలక పాత్ర పోషిస్తూ వెన్నెముకగా నిలిచేవి. కానీ ఇప్పుడు వాటి ఆదరణ ఊహించనంత స్థాయిలో తగ్గింది. ఇలా ఎందుకు జరిగింది? దానికి గల కారణాలు ఏంటి? పునర్? వైభవానికి తీసుకోవాల్సిన చర్యలు ఏంటనే విషయాల్ని ఇప్పుడు తెలుసుకుందాం. 2018-19లో 5.32 కోట్ల ప్రయాణికులు : ఈ లోకల్ రైళ్లు ఏటికేడాది రవాణా మార్గానికి దూరమవుతున్నాయి. 2018-19 మధ్యలో ఈ రైళ్లలో 5.32 కోట్ల మంది ప్రయాణించేవారు. ఆ సంఖ్య 2024-25కి 1.29 కోట్లకు పరిమితమైంది. ఈ ఆరేళ్లలో తేడాను గమనిస్తే దాదాపు 76 శాతం ప్రయాణికులకు ఎంఎంటీఎస్ దూరమయ్యింది. ప్రధాన కారణాలు ఇవి : ఏ ప్రయాణికుడైనా సమయం చూసుకుని స్టేషన్?కు వస్తాడు. అనుకున్న టైంకి రైలు వస్తే



అతని గమ్యానికి కూడా అనుకున్న సమయానికి చేరుకుంటాడు. కానీ రైలు సమయానికి రాకుండా ఆలస్యమైతే ప్రస్తుతం ఎంఎంటీఎస్ రైల్వే సేవల్లో కూడా సమయపాలన లోపలే ప్రధాన కారణమని తెలుస్తోంది. ఈ రైళ్లకు సంబంధించి టైం టేబుల్ ఉంది. అయినా రైలు స్టేషన్‌కు ఎప్పుడు వస్తుందని చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. అలాగే ఈ రైల్వే స్టేషన్ల నుంచి సిటీ బస్సులు నడవవు. దాంతో స్టేషన్ దిగిన వెంటనే ప్రయాణికులకు సరైన బస్సు సౌకర్యం లేనందున ఈ రైళ్లపై ప్రయాణికులు ఆసక్తి చూపటం లేదు. సరైన ట్రాక్?లు లేకపోవటం : ఎంఎంటీఎస్ రైళ్లకు ప్రత్యేక ట్రాక్‌లు లేకపో వటం మరొక కారణం. మెయిల్, సూపర్‌ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ సరకు రవాణా రైళ్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి ఆ ట్రాక్?లపై వాటినే పంపిస్తున్నారు. దీంతో ఎంఎంటీఎస్ రైళ్లు తరచూ స్టేషన్లలోనే నిలిచిపోతున్నాయి. కొన్నిసార్లు 15-20 నిమిషాల పాటు సిగ్నల్? కోసం వేచి చూడాల్సి వస్తోందని ప్రయాణికులు చెబుతున్నారు. దీనివల్ల వారు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. భద్రత భయం, సౌకర్యాల కొరత : కొన్ని రైళ్లలో పోకిరీల సంచారం అధికంగా ఉంటుంది. దీనివల్ల మహిళా ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంలో తగిన భద్రతా సిబ్బంది లేకపోవటం ఆందోళనకు గురి చేస్తోంది. మరోవైపు ఎంఎంటీఎస్?కు పోటీగా సిటీలో మెట్రో సేవలు ప్రారంభమయ్యాయి. మెట్రో రైళ్లలో ఆధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ఇవి కూడా ఎంఎంటీఎస్? రైళ్లపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ఇక కొవిడ్? సమయంలో వీటి సేవలను నిలిపివేయటంతో ప్రజలు ఇతర రవాణా మార్గాలను ఎంచుకున్నారు. ఎంఎంటీఎస్ రైళ్లలో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తే టికెట్ల ద్వారా ప్రస్తుతం వస్తున్న ఆదాయాన్ని తాము చెల్లిస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో లేఖ రాయగా, రైల్వే బోర్డు బదులిచ్చింది. ఎంఎంటీఎస్? రైళ్ల నిర్వహణ ఖర్చుతో పోలిస్తే వస్తున్న ఆదాయం చాలా తక్కువని, అలాంటి ఉచిత సేవలు అందించలేమని పేర్కొంది. పునర్ వైభవానికి చేయాల్సినవి ఇవే :ఎంఎంటీఎస్ రైళ్లకు ప్రత్యేక ట్రాక్‌లు ఏర్పాటు చేయాలి. రైళ్ల సంఖ్య, ఫ్రీక్వెన్సీ పెంచాలి. సమయపాలన పాటించాలి. ఏసీ కోచ్‌లు ప్రవేశపెట్టాలి. మహిళల భద్రత కోసం ఆర్‌పీఎఫ్, జీఆర్పీని కాపలాగా ఏర్పాటు చేయాలి. రియల్ టైమ్ ట్రైన్ ట్రాకింగ్ వ్యవస్థను తీసుకురావాలి. మెట్రో, టీఎస్‌ఆర్టీసీతో మెరుగైన అనుసంధానం కల్పించాలి. గతంలో సగటున రోజుకు 121 ఎంఎంటీఎస్ రైళ్లు తిరిగేవి. ప్రస్తుతం ఆ సంఖ్య 80-88 మాత్రమే ఉంది. రైళ్ల సంఖ్యనూ గణనీయంగా పెంచాలి.

# అవగాహనా రాహిత్యంతో ఎస్‌బీఐ భూముల వేలం.



**హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి చేసిన తప్పుకు సిగ్గుపడకుండా ఇతరుల మీద నిందలు ఎందుకు వేస్తున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఫైర్ అయ్యారు. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో తమ 5.09 ఎకరాల భూమిని ప్రభుత్వం విక్రయించడాన్ని హైకోర్టులో ఎస్‌బీఐ సవాల్ చేసిన విషయం తెలిసిందే. ఎస్‌బీఐ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌బీఐ నిబంధనలు ఉల్లంఘించారని ఆరోపిస్తోంది. ఎస్‌బీఐలోని ప్రభుత్వ డిపాజిట్లు, ఖాతాలను ఇతర బ్యాంకులకు మార్చే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. ఈ క్రమంలో నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్బీఐ లాంటి దేశంలోని అతి పెద్ద బ్యాంకును బ్లాక్ మెయిల్ చేసే తరహాలో అనుకూల మీడియాలో కథనాలు రాయిస్తుండడం ఈ ప్రభుత్వ పనితనానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవగాహనా రాహిత్యంతో ఎస్బీఐ భూములను వేలం వేసిందని.. ఈ ప్రభుత్వానికి వేలం వెర్రిగా భూముల అమ్మకం మీద ఉన్న శ్రద్ధ వాటి సాంకేతిక, పర్యావరణ అంశాల మీద లేదన్నారు. అందుకే నాడు కంచె గచ్చిబౌలి, మూసీ స్థలాల ఆక్రమణకు కుట్ర, ఇప్పుడు రాయదుర్గం భూముల వేలంలో సర్కారు అవగాహన రాహిత్యం బయటపడిందన్నారు. రాయదుర్గం భూముల వేలంపై ఎస్బీఐ బ్యాంకు కోర్టును ఆశ్రయించడాన్ని బీఆర్ఎస్ పార్టీకి ఆపాదిస్తూ చేస్తున్న ప్రచారాలను ఖండిస్తున్నానన్నారు.

# యోగా జీవితంలో భాగస్వామ్యం కావాలి.



**సిద్దిపేట, జూన్ 21:** మన జీవితంలో యోగా ఒక భాగస్వామ్యం కావాలని ప్రజలకు మెదక్ లోక్‌సభ సభ్యుడు, ఎంపీ ఎం.రఘునందన్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని క్రికెట్ స్టేడియంలో జ్యోతి ప్రజ్వలనం చేసి యోగాను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ హైమావతితోపాటు పట్టణ ప్రజలు, వాకర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ.. ప్రజలందరికీ 12వ అంతర్జాతీయ యోగా శుభాకాంక్షలు తెలిపారు. పని ఒత్తిడి ఎంత ఉన్నా ప్రతిరోజు యోగా చేయాలని ప్రజలకు స్పష్టం చేశారు. 75 సంవత్సరాల్లో కూడా ప్రధాని నరేంద్ర మోదీ ఇంత ఆరోగ్యంగా ఉన్నారంటూ అందుకు యోగానే కారణమని ఆయన వివరించారు. భారతదేశంలో అతి ప్రాచీనమైన విద్య యోగా అని సిద్ధిపేట జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. స్వచ్ఛమైన ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరి యోగా చేయాలని సూచించారు. ప్రజల జీవన విధానం మారిందని.. అందుకే ప్రతి ఒక్కరు యోగా చేయాలని ప్రజలకు కలెక్టర్ హైమావతి స్పష్టం చేశారు.

# రాహుల్‌ను కలవాలి.. రేవంత్ ద్వారా అపాయింట్‌మెంట్ కోరిన రాంచందర్ రావు

**హైదరాబాద్, జూన్ 21 :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి . బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు (ఆదివారం) బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. నెరవేరని కాంగ్రెస్ గ్యారంటీలపై వినతిపత్రం సమర్పించేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో అపాయింట్‌మెంట్ ఇవ్వాలని కోరారు. ఒకవేళ కాంగ్రెస్ నాయకత్వం స్పందించడంలో, అపాయింట్‌మెంట్ కల్పించడంలో విఫలమైతే, అది కాంగ్రెస్ తెలంగాణకు, ఇక్కడి ప్రజలకు చేసిన తీవ్ర ద్రోహమని పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ వ్యక్తిగతంగా ఇచ్చిన హామీలు, గ్యారంటీల ఆధారంగానే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌పై నమ్మకం ఉంచారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు అవుతున్నప్పటికీ మహిళలు, రైతులు, విద్యార్థులు, యువత, వృద్ధులు, వ్యవసాయ కార్మికులు, పేద కుటుంబాలకు ఇచ్చిన పలు



కీలక హామీలని ఇంకా ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. పేద కుటుంబాలకు నిరాశే.. మహిళలు నెలకు రూ. 2,500 అందుతుందని ఆశించిన ఆర్థిక సహాయం కోసం ఇంకా ఎదురుచూస్తున్నారని రాంచందర్ రావు చెప్పుకొచ్చారు. అలాగే రైతుభరోసా కింద ఎకరాకు రూ. 15,000 వస్తుందని అన్నదాతలు ఇంకా వేచి చూస్తున్నారని పేర్కొన్నారు. కౌలు రైతులు, రైతు కూలీలు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు కూడా నిరాశే ఎదురవుతోందని తెలిపారు. విద్యార్థులు, యువత పడుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, విద్యాభరోసా పథకం కింద ఇస్తామన్న రూ. 5 లక్షల సహాయం ఇంకా ఎందుకు కార్యరూపం దాల్చలేదని నిలదీశారు. విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాహుల్ గాంధీ పదేపదే నిరుద్యోగులకు హామీ ఇచ్చిన నెలకు రూ. 4,000 నిరుద్యోగ భృతి కోసం ఇంకా ఎదురుచూస్తున్నారని తెలిపారు. వీలైనంత త్వరగా ఇప్పించాలి.. అంతేకాకుండా, వృద్ధులు నెలకు రూ. 4,000 పెన్షన్ కోసం ఇంకా వేచి చూస్తున్నారని రాంచందర్ రావు అన్నారు. ఒంటరి మహిళలు, దివ్యాంగులకు ఆర్థిక సహాయాన్ని పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ, అది ఇప్పటికీ అమల్లోకి ఎందుకు రాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాలేజీలకు వెళ్లే అమ్మాయిలు కూడా తమకు ఇస్తామన్న ఉచిత స్కూటర్ల కోసం ఇంకా వేచి చూస్తున్నారని చెప్పారు. నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలతో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వివిధ వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, నిరాశ పెరుగుతోందని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆందోళనలను, సమస్యలను నేరుగా రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లేందుకు వీలైనంత త్వరగా తనకు అపాయింట్‌మెంట్ ఇప్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు రాంచందర్ రావు.

# ఎస్ఐఆర్ ప్రక్రియకు ముందే.. తెలంగాణలో 5 లక్షల డూప్లికేట్ ఓటర్ల తొలగింపు

**హైదరాబాద్ :**
తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ మొదలుకావడానికి ముందే ఓట్ల తొలగింపు ప్రారంభమైనట్లు సమాచారం. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3.38 కోట్లు కాగా.. ఇప్పటికే 5 లక్షల నకిలీ ఓటర్లను తొలగించినట్లు సమాచారం. దేశంలోని ఒకరికి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓట్లు నమోదును అడ్డుకోడానికి ఎన్నికల కమిషన్ రూపొందించిన 'డెమొగ్రఫీ సిమిలర్ ఎంట్రీస్' సాఫ్ట్‌వేర్ గుర్తించి తొలగిస్తుంది. ప్రస్తుతం తెలంగాణలోని డూప్లికేట్ ఓట్లను ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా గుర్తించి తొలగించినట్లు భోగట్టా. అదే విధంగా ఈ జాబితాలో రెండు చోట్ల ఓటు వేసిన వారు కూడా ఉన్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమైతే దాదాపు 30 లక్షల మంది ఓటర్లపై ప్రభావం చూపునుందని సమాచారం. ప్రస్తుత ఓటర్లను 2002 నాటి జాబితాతో ర్యాండమ్ మ్యాపింగ్ చేయగా




సుమారు 30 లక్షల ఓట్లు వివిధ కారణాలతో తొలగింపునకు గురయయే అవకాశాలు ఉన్నట్లు అధికారులు అంచనాకు వచ్చారని తెలిసింది. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఈ సంఖ్య 15 లక్షల వరకు ఉంటుందని సమాచారం. అధికారులు చేపట్టిన మ్యాపింగ్‌లో గ్రేటర్ పరిధిలో చాలా మంది స్థానికంగా లేకపోవడం, ఇతర ప్రాంతాల్లోనూ ఓట్లు ఉండడం వంటి అంశాలను గుర్తించారు. ఇప్పటి వరకూ 70 శాతం మ్యాపింగ్ పూర్తయిందని అధికారులు తెలిపారు. మొత్తం 3.38 కోట్ల మంది ఓట్లలో 2.38 కోట్ల మందిని మ్యాపింగ్ చేపట్టారు. వీటిలో 89 లక్షల ఓటర్లలో 11 రకాల లోపాలను అధికారులు గుర్తించారు. ఎన్యూమరేషన్ పేపర్లు పూర్తిచేసిన తర్వాత వాటిని పరిశీలించి నోటీసులు ఇస్తారు. అవసరమైన ధ్రువపత్రాలను సమర్పిస్తే జాబితాలో పేర్లు కొనసాగుతాయి. లేకుంటే వారి ఓట్లను తొలగిస్తారు. ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి శనివారం నాడు మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ ( ఎస్ఐఆర్ ) జూన్ 25న ప్రారంభమవుతుందని, ఆ రోజున ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు చేసే దశలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) ఫారాలను పంపిణీ చేస్తారని ప్రకటించారు. ఓటరు నమోదు ఫారాలన్నీ జూలై 25లోగా తప్పనిసరిగా సమర్పించాలని, ఈ గడువును పొడిగించబోమని ఆయన స్పష్టం చేశారు. "అర్హులైన ఏ పౌరుడూ తిరస్కరణకు గురికాకూడదు.. అనర్హులైన ఏ ఓటరు కూడా ఉండకూడదు. ఈ నెల రోజుల నమోదు ప్రక్రియ చాలా కీలకమైంది.. ఎందుకంటే తమ ఫారాలను సరిగ్గా తిరిగి పంపిన వారి పేర్లు మాత్రమే ముసాయిదా ఓటర్ల జాబితాలో ఉంటాయి" అని ఆయన అన్నారు.

# సైబర్ నేరాల బాధితులకు రూ.45.21 కోట్ల రిఫండ్:


**హైదరాబాద్, జూన్ 21:** రాష్ట్రంలో సైబర్ నేరాల బాధితులకు ఇప్పటి వరకు రూ. 45.21 కోట్లు రిఫండ్ చేసినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆదివారం వెల్లడించింది. ఈ ఏడాది జూన్ 20వ తేదీ వరకు ఈ నగదు మొత్తాన్ని రిఫండ్ చేసినట్లు వివరించింది. సైబర్ నేరాల ఫిర్యాదుల ఆధారంగా 6,303 బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేసినట్లు పేర్కొంది. ఫ్రీజ్ చేసిన ఈ మొత్తం విలువ రూ. 45.21 కోట్లు అని స్పష్టం చేసింది. టీజీసీఎస్‌బీ ద్వారా 77 కేసుల్లో రూ. 6.83 కోట్లు రికవరీ చేసినట్లు తెలిపింది. నగరంలోని మూడు కమిషనరేట్ల పరిధిలో.. హైదరాబాద్‌లో 779 కేసుల్లో రూ. 4.04 కోట్లు, సైబరాబాద్‌లో 755 కేసుల్లో రూ. 3.22 కోట్లు, రాచకొండలో 167 కేసుల్లో రూ. 1.69 కోట్లు రిఫండ్ చేసినట్లు గణాంకాలతో సహా టీజీసీఎస్‌బీ వివరించింది. తెలంగాణ సైబర్ నేర నెట్‌వర్క్ పోర్టల్ ద్వారా మొత్తం 59,953 కేసుల్లో రూ. 445.41 కోట్లు ఫ్రీజ్ చేసినట్లు వివరించింది. అపరిచిత లింకులు, ఓటీపీ()లు, పిన్ ()లు, పాస్‌వర్డ్స్ ఎవరితోనూ పంచుకోవద్దని ప్రజలకు టీజీసీఎస్‌బీ స్పష్టం చేసింది. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ (లో ఫిర్యాదు చేయాలని బాధితులకు టీజీసీఎస్‌బీ సూచించింది.

# సూర్య బ్రో తగ్గడు - వాన దేవుడు కరుణించడు : ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి

**హైదరాబాద్, జూన్ 21 :** ఓ వైపు రాష్ట్రంలో రుతుపవనాలు విస్తరిస్తుంటే, మరోవైపు వడగాలుల తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు. పైపెచ్చు రోజురోజుకూ పెరుగుతుండటంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లోని ప్రజలు ఉక్కపోతను ఎదుర్కొంటున్నారు. తెలంగాణలోని 25 జిల్లాల పరిధిలోని 290 మండలాల్లో వడగాలులు వీస్తున్నాయి. వాటిలో 194 మండలాల్లో తీవ్రమైన వేడిగాలులు నమోదయ్యాయి. కుమురం భీం ఆసిఫాబాద్, నిజామాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లోని మూడొంతుల మండలాల్లో దీని ప్రభావం కనిపించింది. పలు మండలాల్లో 43 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రత : నిజానికి తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఈ సమయానికి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్? కంటే తక్కువగానే నమోదు కావాలి. అయితే అందుకు భిన్నంగా ఈ సంవత్సరం అంతకంతకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలోని జిల్లాల్లో ఎక్కువ మండలాల్లో ఈ ఎండ తీవ్రత కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో 23 మండలాల్లో ఉష్ణోగ్రతలు 40.4 డిగ్రీల నుంచి 43.5 డిగ్రీల మధ్య నమోదయ్యాయి. ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు : అయితే ఉత్తర, దక్షిణ ద్రోణుల ప్రభావంతో నేడు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ సూచించింది.

# ముగిసిన కామారెడ్డి కాంగ్రెస్ పంచాయితీ.. షబ్బీర్ అలీ, చంద్రశేఖర్‌రెడ్డి రాజీ

**హైదరాబాద్, జూన్ 21 :** గత కొన్ని రోజులుగా తీవ్ర దుమారం రేపిన కామారెడ్డి కాంగ్రెస్ అంతర్గత వివాదానికి ఎట్టకేలకు తెరపడింది. గాంధీభవన్ వేదికగా (ఆదివారం) జరిగిన కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ సమక్షంలో ఈ వివాదం ముగిసింది. ఈ పంచాయితీలో కీలక నేతలు షబ్బీర్ అలీ, చంద్రశేఖర్‌రెడ్డి పరస్పరం చేతులు కలిపి, కలిసి పనిచేసేందుకు అంగీకరించారు. క్రమశిక్షణ కమిటీ కీలక సూచనలు..కామారెడ్డి నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్ఠకు భంగం కలగకుండా ఉండటానికి కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఇరువర్గాల నేతలతో సుదీర్ఘంగా చర్చించింది. ఈ సందర్భంగా కమిటీ నేతలకు పలు కీలక సూచనలు చేసింది. వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి, కాంగ్రెస్



బలోపేతం కోసం, పార్టీ ఉన్నతి కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని స్పష్టం చేసింది. నియోజకవర్గంలో పార్టీలో ఎలాంటి సమస్యలు తలెత్తినా, వాటిని అంతర్గతంగా హైకమాండ్ దృష్టికి తీసుకురావాలే తప్ప, బహిరంగ విమర్శలు చేయకూడదని సూచించింది. పార్టీ నేతలు తమ పరిధిలోని వివాదాల కోసం పోలీసుస్టేషన్ల చుట్టూ తిరగడం సరికాదని, దీనివల్ల పార్టీకి చెడ్డపేరు వస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. షబ్బీర్ అలీ గతంలో చేసిన కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలపై తదుపరి సమావేశాల్లో సమగ్రంగా చర్చిస్తామని మల్లు రవి పేర్కొన్నారు. గాంధీభవన్‌కు షబ్బీర్ అలీ.. ఆడియో టేపులపై వివరణ..కాగా, ఈ వివాదంలో భాగంగా కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరై తన వివరణ ఇచ్చారు. ఇటీవల సోషల్ మీడియాలో, రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపిన ఆడియో టేపుల వ్యవహారంపై ఆయన స్పందించారు. ప్రస్తుతం వైరల్ అవుతున్న వివాదాస్పద ఆడియో టేపులకు, తనకు ఎలాంటి సంబంధం లేదని షబ్బీర్ అలీ కమిటీకి స్పష్టం చేశారు. ఆ వాయిస్ తనది కాదని ఆయన ఖండించారు. తనను రాజకీయంగా ఇబ్బంది పెట్టడానికి, తన ప్రతిష్ఠను దిగజార్చడానికి కొందరు ప్రత్యర్థులు కావాలనే కుట్ర పూరితంగా ఈ ఆడియోను సృష్టించి వైరల్ చేశారని కమిటీ ఎదుట తెలిపారు. షబ్బీర్ చంద్రశేఖర్‌రెడ్డి చేతులు కలపడంతో కాంగ్రెస్

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.

PRGI No: TGBIL/25/A0946
సమగ్ర తెలుగు దినపత్రిక


# గుంటూరు జిల్లాలో రాజకీయం చేయాలంటే పీహెచ్‌డీ కావాలి




**పల్నాడు, జూన్ 21:** గుంటూరు జిల్లాలో రాజకీయం చేయాలంటే పీహెచ్‌డీ కావాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. రాజకీయం పుట్టింది గుంటూరులో అంటారని, మరొక 30 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండేలా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. బ్రిటీష్ పాలనలో ఎలాంటి అంధకారం ఉందో అటువంటి అంధకారమే జగన్ పాలనలో ఉందని అన్నారు. దేశంలో ఏపీలో మాత్రమే భారీ మెజార్టీతో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆది వారం ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..'రెండేళ్లలో ఏం చేశామో పుస్తకం వేసి మరీ చర్చకు రమ్మంటున్నాం. గొడ్డలి పార్టీ పాలనలో పల్నాడులో ప్రతి రోజు ఏదో ఒక వార్త వినాల్సి వచ్చేది. జగన్ ఎన్నో తప్పుడు బటన్లు నొక్కాడు. చంద్రబాబును అరెస్ట్ చేసి.. గొడ్డలి పార్టీ భూస్థాపితం అయ్యే తప్పుడు బటన్ కూడా నొక్కాడు. భాష్యం ప్రవీణ్‌కు టీడీపీలో ఉజ్వలమైన భవిష్యత్ ఉంది. మీ ఉత్సాహం చూస్తుంటే నాకు పూనకం వస్తుంది'..'ఎన్నికల సభ కంటే ఉత్సాహంగా రెండేళ్ల విజయోత్సవ సభ జరిగింది. ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు గురించి అవాకులు చవాకులు పేలుతున్నారు. కృష్ణ కాదు కృష్ణ దేవరాయలు అని గుర్తుపెట్టుకోండి. ఆయన వ్యక్తిత్వం మాకు తెలుసు. ప్రజా సమస్యల గురించి నిత్యం మాట్లాడుతుంటారు' అని అన్నారు.

# శ్రీశైలంలో కాటేజీల వివాదం- దాతృత్వం 'ముసుగులో' - దాతల 'గోల్‌మాల్'

**శ్రీశైలం:** పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైలంలో దాతృత్వం ముసుగులో జరుగుతున్న గోల్‌మాల్ ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. 'స్వామి వారికి సేవ చేస్తాం, భక్తుల కోసం కాటేజీలు కట్టిస్తామంటూ' దేవదాయ శాఖ నుంచి స్థలాలు పొందిన కొందరు బడా బాబులు ఆ తర్వాత వాటిని తమ సొంత జాగీరులా మార్చేసుకుంటున్నారు. వైఎస్సార్సీపీ హయాంలో సాఫ్ట్‌వేర్ పేరుతో ఒక సంస్థ చేసిన మాయాజాలంతో పాటు కొందరు రాజకీయ నేతలు, కాంట్రాక్టర్ల అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. శ్రీశైలంలో కాటేజీలను నిర్మించి దేవస్థానానికి అప్పగిస్తామని స్థలాలు తీసుకుంటున్న దాతలు వాటిని తమ ఆధీనంలోనే ఉంచుకోవడం వివాదాస్పదంగా మారుతోంది. దర్శి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తండ్రి సుబ్బారెడ్డి వివాదం వెలుగులోకి రావడంతో హడావుడిగా వారి ప్రతినిధి దేవస్థానానికి కాటేజీని అప్పగించారు. తాజాగా గత ప్రభుత్వంలో జరిగిన మరో వివాదం వెలుగుచూసింది.



'9 అండ్ 9' అనే సంస్థ వైఎస్సార్సీపీ హయాంలో ఆలయానికి సాఫ్ట్‌వేర్‌ను అందిస్తామని దాని నిర్వహణ బాధ్యతలనూ తామే ఉచితంగా చూసుకుంటామని ముందుకొచ్చింది. దీంతో దేవస్థానం అధికారులు ఆ సంస్థకు ఒక కాటేజీని కేటాయించారు. విద్యుత్తు సరఫరాను నిలిపివేసిన అధికారులు : సాధారణంగా ఏడాదికి 30 రోజుల పాటు దాతలకు ఆ కాటేజీని ఇవ్వాలి. కానీ 9 అండ్ 9 సంస్థ కార్యాలయం ఉండడంతో కాటేజీని దాతకు ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది. దాతల ఒత్తిడితో ఆ సంస్థను ఖాళీ చేయాలని ఆదేశించారు. అయినా ఆ సంస్థ ఖాళీ చేయకపోవడంతో దానికి దేవస్థానం అధికారులు విద్యుత్?ను సరఫరాను నిలిపివేశారు. రోజుకు రూ.6 వేల అద్దె వచ్చే కాటేజీని ఆ సంస్థకు కేటాయించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నెల్లూరు జిల్లాకు చెందిన గుత్తేదారు : నెల్లూరు జిల్లాకు చెందిన ఓ బడా గుత్తేదారు మల్లికార్జునస్వామికి పరమ భక్తుడు. దాదాపు రూ.10 కోట్లు విలువ చేసే బంగారు వస్తువులను స్వామివారికి సమర్పించారు. అంతేకాకుండా ఆయన శ్రీశైలంలో ఒక అధునాతన కాటేజీని కూడా నిర్మించారు. ఆ కాటేజీపైన ఒక అంతస్తును కూడా నిర్మించుకుని దాన్ని అతిథిగృహంలా ఉపయోగించుకుంటున్నట్లు తేలింది. ఆ గుత్తేదారు మిత్రుడైన ట్రస్టుబోర్డు సభ్యుడు కూడా దాన్ని ఉపయోగిస్తున్నట్లు సమాచారం. తెలంగాణకు చెందిన ఓ మహిళా నేత, మాజీ మంత్రి కూడా శ్రీశైలంలో ఒక కాటేజీని నిర్మించారు. నిర్మాణం పూర్తైన మూడు సంవత్సరాల వరకు దాన్ని అధికారులకు అప్పగించలేదు. అధికారులు ఒత్తిడి చేయడంతో ఎట్టకేలకు కాటేజీని అధికారులకు అప్పగించారు. కాటేజీలోని ఒక గదిని ఎవరికీ ఇవ్వొద్దని, తనకు ఉంచాలని పట్టుపట్టడంతో అధికారులకు దిక్కుతోచని స్థితి ఎదురవుతోంది. శ్రీశైలంలో కాటేజీలను నిర్మించి ఇంకా దేవస్థానానికి అప్పగించని కాటేజీలను త్వరలో స్వాధీనం చేసుకుంటామని ఆలయ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఆ ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలిపారు.

# ప్రతిరోజూ మెడిటేషన్, ప్రాణాయామం చేయాలి

**తిరుపతి:** ఆధ్యాత్మికత, యోగా సాధనతో హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని ముఖ్య మంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ప్రధాని చొర వతో 190 దేశాల్లో యోగా దినోత్సవం నిర్వ హిస్తున్నారని చెప్పారు. ప్రపంచానికి భారత్ విశ్వగురు ప్రపంచానికి మార్గనిర్దేశం చేయ గలిగేది భారత్ అని వ్యాఖ్యానించారు. యోగా దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాం క్షలు తెలిపారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానంలో ఏర్పాటు చేసిన యోగా ంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు చంద్రబాబు యోగా గురువు రాందేవ్ బాబాతో కలిసి ఆసనాలు వేశారు. సంక్లిష్టమైన యోగాసనాలను ముఖ్యమంత్రి సునాయసంగా వేశారు. బాబా రాందేవ్ కలిసి ముప్పావు గంట పాటు యోగాసనాలు వేశారు. అలాగే వేదికపై బాబా రాందేవ్ మంత్రి లోకేశ్‌తో యోగసనాలు వేయించారు. అనులోమ, విలోమ పద్ధతిలో ప్రాణాయామం చేయించారు. ఈ దృశ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా వెంకటేశ్వర సుప్రభాతం, గోవింద



నామ స్మరణతో చేసిన యోగా సాధన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రులు అచ్చెన్న, దుర్గేశ్, సత్యకుమార్?తో పాటు వేలాది మంది ఔత్సాహికులు పాల్గొన్నారు.'ఆరోగ్యానికి కంటే మించింది లేదు. రోజూ అరగంట యోగా చేయాలి. ప్రతిరోజూ మెడిటేషన్, ప్రాణాయామం చేయాలి. ఆస్పత్రికి వెళ్లే అవసరం లేకుండా జీవించవచ్చు. నేను 30 ఏళ్లుగా యోగా సాధన చేస్తున్నా. అనేక ఒత్తిళ్లు ఉంటాయి యోగాతోనే అధిగమిస్తున్నా. సాంకేతికతతో పాటు యోగా ఆధ్యాత్మిక సాధన చేయాలి. ఆస్పత్రులకు వెళ్లకుండా ఉండేందుకు యోగా దోహదం చేస్తుంది. రాందేవ్ బాబా 40 ఏళ్లుగా యోగా సేవలందిస్తున్నారు. యోగాలో దేశానికే కాదు ప్రపంచానికే ఆయన మార్గదర్శకుడు. రాందేవ్ బాబాతో యోగాభ్యాసం చేయడం ఎన్నటికీ మరువలేనని' చంద్రబాబు పేర్కొన్నారు. ఆధ్యాత్మికాంధ్రప్రదేశ్ సాధించేందుకు కృషి చేద్దామని చంద్రబాబు వివరించారు. వచ్చే ఏడాది తిరుపతిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తామని చెప్పారు. 1.33 లక్షల కేంద్రాల్లో కోటి మందికి పైగా యోగా సాధన చేశారని పేర్కొన్నారు. ఇంటింటికీ యోగా చేరాలి, ప్రజారోగ్యం బాగుండాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో శాశ్వత యోగా మందిరాలు నిర్మిస్తామని తెలిపారు. యోగా కార్యక్రమాల పర్యవేక్షణకు జిల్లా, మండల స్థాయి అధికారులను నియమిస్తామని వెల్లడించారు. స్టాండర్డ్ యోగా ప్రొటోకాల్స్ కోసం నిపుణుల బృందం ఏర్పాటు చేస్తామని అలాగే యోగాంధ్ర కోసం ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేస్తామన్నారు. చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు యోగాభ్యాసకులతో ప్రతిజ్ఞ చేయించారు. "జంక్ ఫుడ్ వద్దు ఫాస్ట్ ఫుడ్‌ను దూరంగా పెడదాం. రసాయన రహిత ఆహారం స్వీకరిస్తే అనారోగ్యం దరిచేరదు. రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచుతాం. ఆగస్టు 15న రాష్ట్రవ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టు అమలు చేస్తాం. వైద్య నిపుణులను ప్రజలకు చేరువ చేస్తాం. సంజీవనిలో యోగా చేరుస్తాం". –

# ప్రధాని మోదీ చొరవతో యోగాకు అంతర్జాతీయ గుర్తింపు



**నెల్లూరు, జూన్ 21 :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. (ఆదివారం) నెల్లూరులోని స్వతంత్ర పార్క్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వాకర్స్, కరాటే స్టూడెంట్స్‌తో కలిసి మంత్రి యోగాసనాలు ఆచరించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా 190 దేశాల్లో యోగా దినోత్సవం జరుపుకోవడం భారతీయులందరికీ గర్వ కారణమని వ్యాఖ్యానించారు. భారతీయ సంస్కృతైన యోగాకి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్రంలోని అన్ని సచివాలయాల్లో యోగా వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం, తద్వారా రాష్ట్ర, దేశ ఆర్థికాభివృద్ధి సాధ్యమని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన స్వతంత్ర పార్క్‌ను తాము అద్భుతంగా పునరుద్ధరించామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# చంద్రబాబు రైతులకు క్షమాపణ చెప్పాలి




ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులను వంచిస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద అరకొర నిధులు విడుదల చేసి, వరుసగా మూడో ఏడాది కూడా రైతులకు అన్యాయం చేశారని ఆమె ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 20న 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మొదటి విడత ఆర్థిక సాయాన్ని రైతుల ఖాతాల్లో జమచేసింది. పీఎం-కిసాన్ పథకం నిధులతో కలిపి సుమారు 46.86 లక్షల రైతు కుటుంబాలకు ఈ ప్రయోజనం చేకూరింది. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.5,000, కేంద్రం వాటాగా రూ.2,000 కలిపి ప్రతి లబ్ధిదారుడికి మొత్తం రూ.7,000 చొప్పున అందాయి. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా స్పందించిన షర్మిల.. ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. రాష్ట్రంలో దాదాపు 60 లక్షల మంది అర్హులైన రైతులు ఉండగా.. కేవలం కొంతమందికి మాత్రమే నిధులు కేటాయించారంటూ ఆమె ఆక్షేపణ వ్యక్తంచేశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పెట్టుబడి సాయం, కనీస మద్దతు ధర, పంటల బీమా వంటి వాగ్దానాలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇచ్చిన మాట తప్పినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా, రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా ఈ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని సూచించారు.


# అల్లూరి జిల్లాలో భారీగా గంజాయి పట్టివేత 1,125 కిలోల సరకు స్వాధీనం

**అల్లూరి సీతారామరాజు జిల్లా:** నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. ఏజెన్సీ ప్రాంతం మీదుగా అక్రమంగా రవాణా అవుతున్న భారీ గంజాయి డంప్‌ను పట్టుకున్నారు. పక్కా సమాచారంతో మెరుపుదాడి చేశారు. పాడేరు ఏజెన్సీ పరిధిలోని ముంచంగిపుట్టు మండలం బూసిపుట్టు సమీపంలో ఈ భారీ పట్టివేత జరిగింది. 1,125 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఈ సరకు విలువ మార్కెట్లో సుమారు రూ. 5 కోట్ల 62 లక్షలు ఉంటుందని అధికారులు నిర్ధారించారు. రూట్ మార్చిన స్మగ్లర్లు : స్మగ్లర్లు పోలీసుల కళ్లుగప్పేందుకు కొత్త రూట్ ఎంచుకున్నారు. రెండు రాష్ట్రాల సరిహద్దులను వాడుకున్నారు. ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లా 'జనతా పై' అనే ప్రాంతం నుంచి గంజాయిని బయలుదేరారు. అక్కడి నుంచి ఆంధ్రాలోని ముంచంగిపుట్టు మీదుగా రవాణా చేస్తున్నారు. ఏపీ సరిహద్దులు దాటుకుని మళ్లీ ఒడిశాలోని జైపుర్‌కు తీసుకెళ్లేలా ప్లాన్ గీశారు. దట్టమైన కొండ మార్గాలను ఆసరాగా చేసుకుని ఓ బొలెరో వాహనంలో సరకును తరలిస్తున్నారు. ఫోన్ ట్రాకింగ్‌తో చిక్కారు : స్మగ్లర్లు




ఎంత పకడ్బందీగా ప్లాన్ చేసినా పోలీసుల నిఘా ముందు తేలిపోయారు. పోలీసులకు గంజాయి రవాణాపై ముందస్తు సమాచారం అందింది. ఎన్‌సీబీ విశాఖ డివిజన్ ఎస్పై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం రంగంలోకి దిగింది. స్మగ్లర్ల కదలికలను పసిగట్టేందుకు టెక్నాలజీని వాడుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా వారి కాల్స్‌ను ఎప్పటికప్పుడు ట్రాక్ చేశారు. వారు కచ్చితంగా ఎక్కడున్నారో గుర్తించి, బూసిపుట్టు వద్ద వాహనాన్ని అడ్డగించి సరకును సీజ్ చేశారు. ఈ మెరుపు ఆపరేషన్‌లో బొలెరో వాహనంలో ఉన్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఇద్దరు ఆంధ్రాకు చెందిన వారు కాగా, మరొకరు ఒడిశాకు చెందిన వ్యక్తి. ఆంధ్రాకు చెందిన గోపాలు, అనంతరామ, అలాగే ఒడిశాకు చెందిన కరణ్ అనే నిందితులను అరెస్టు చేశారు. వాహనంలో ఉన్న గంజాయిని తూకం వేయగా అది 1,125 కిలోలు ఉన్నట్లు తేలింది. కిలో గంజాయి విలువ రూ.50 వేల చొప్పున లెక్కిస్తే, మొత్తం సరకు విలువ రూ.5.62 కోట్లకు పైనే ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. అందుకే ఈ దారులు : ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గంజాయిపై ఉక్కుపాదం మోపింది. ఏజెన్సీలో గంజాయి నిర్మూలనకు 'ఈగల్ టీమ్స్'ను ప్రత్యేకంగా రంగంలోకి దించింది. విశాఖ, అల్లూరి జిల్లాల ఏజెన్సీలో గంజాయి సాగును కంప్లీట్‌గా ధ్వంసం చేసింది. ఏపీలో గంజాయి దొరకడం కష్టంగా మారడంతో స్మగ్లర్లు పక్క రాష్ట్రమైన ఒడిశా వైపు చూస్తున్నారు. అక్కడి నుంచి దొంగచాటుగా ఏపీ బార్డర్ మీదుగా రవాణా చేస్తూ పట్టుబడుతున్నారు. గంజాయి స్మగ్లర్లు ఎప్పటికప్పుడు సరికొత్త పద్ధతులు వాడుతున్నారు. గతంలో మొక్కలు, ఆకుల రూపంలో గంజాయిని తరలించేవారు. కానీ ఇప్పుడు మరింత అడ్వాన్స్ అయ్యి గంజాయిని ద్రవరూపంలోకి మారుస్తున్నారు. తద్వారా తనిఖీల్లో పోలీసుల కళ్లు గప్పాలని చూస్తున్నారు. ఏపీలో సాగును నిర్మూలించినా, ఒడిశా నుంచి వస్తున్న సరకును ఆపడానికి రెండు రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య మరింత సమన్వయం అవసరమని అధికారులు భావిస్తున్నారు. కొనుగోలుదారుల కోసం వేట : పట్టుబడిన సరకును ఒడిశాలోని జైపుర్‌కు తీసుకెళ్తున్నట్లు విచారణలో తేలింది. దీంతో జైపుర్‌లో ఉన్న అసలు కొనుగోలుదారులను పట్టుకునేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. వారెవరు అనే దానిపై ఆరా తీస్తున్నారు. జైపుర్‌లోని ముఠా సభ్యులను పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అంతర్రాష్ట్ర ముఠాల ఆటకట్టించే వరకు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని ఎన్‌సీబీ అధికారులు స్పష్టం చేశారు.

# ప్రపంచానికి యోగా ఓ వరం



**విశాఖపట్నం, జూన్ 21:** ప్రపంచానికి యోగా ఒక వరం లాంటిదని ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అభివర్ణించారు. ఆదివారం యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జీవనశైలిలో యోగా ఒక భాగం కావాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులుగా యోగాంధ్ర కార్యక్రమాలు జరుపుకున్నామని వివరించారు. ప్రతి మనిషికి దినచర్యలో యోగా ఓ భాగం కావాలని ఆకాంక్షించారు. గ్రామ, మండల స్థాయిలో యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ యోగా కార్యక్రమాల్లో అధికారులతోపాటు ప్రజలు పాల్గొంటున్నారని మంత్రి అనిత తెలిపారు. నేడు చిన్న చిన్న పిల్లలు కూడా ఒత్తిడికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యంగా జీవించడానికి, ఒత్తిడిని తగ్గించడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గతేడాది విశాఖపట్నం వేదికగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ రికార్డులు సొంతం చేసుకుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ యోగాసనాలు వేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుమారు మూడు లక్షల మంది ప్రజలు పాల్గొన్నారని హోం మంత్రి అనిత వివరించారు. ప్రపంచానికి యోగా పరిచయం చేసిన భారత్: పల్లాప్రపంచానికి యోగాను భారత్ పరిచయం చేసిందని టీడీపీ ఏపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జీవనశైలిలో యోగా భాగం కావాలన్నారు. యోగాను సీఎం చంద్రబాబు గ్రామీణ స్థాయిలోకి తీసుకెళ్తున్నారని వివరించారు. వర్షం కారణంగా ఏయూ కన్వెన్షన్ సెంటర్‌కు మార్చాం: జిల్లా కలెక్టర్గత నెల రోజులుగా విశాఖపట్నం జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. డిఫెన్స్ అండ్ ఎక్స్- సర్వీస్‌మెన్ థీమ్‌తో నేవీ సహకారంతో ఈ యోగా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. యోగా దినోత్సవ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, జిల్లా ప్రజా ప్రతినిధులతోపాటు పాలనా యంత్రాంగం భాగస్వామ్యం అయిందని అన్నారు. ఇందులో నేవీ, స్టీల్ ప్లాంట్, ఏయూతోపాటు పలు సంస్థలు ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నాయని వివరించారు. రుషి కొండ బ్లూ ఫ్లాగ్ బీచ్, ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ వంటి పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. యోగాంధ్ర కార్యక్రమం ద్వారా ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంచడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. యోగాను ప్రపంచానికి భారత్ అందించిన గొప్ప సంపద అని అభివర్ణించారు. యోగా ద్వారా లభించే ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ పొందాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోందని పేర్కొన్నారు. యోగా ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని, మరింత మందికి చేరవేయాల్సి బాధ్యత ఉందని విశాఖ జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ చెప్పారు.

# సాయికృష్ణ కేసులో కీలక మలుపు.



**అమరావతి, జూన్ 21:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న గాదె సాయికృష్ణ అదృశ్యం కేసులో దర్యాప్తు సంస్థ కీలక ఆధారాలు సేకరించింది. ఈ కేసులో టాస్క్‌ఫోర్స్ పోలీసుల పాత్రపై విచారణాధికారి ఏసీపీ దైవ ప్రసాద్ బృందం దృష్టి సారించింది. ఈ మొత్తం వ్యవహారంలో మార్కాపురం నుంచి విజయవాడ వరకు జరిగిన ఎపిసోడ్ అత్యంత కీలకంగా మారింది. నాన్ బెయిలబుల్ వారెంట్లు అమలు చేసే క్రమంలో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ నవీన్‌తో పాటు ఇద్దరు కానిస్టేబుళ్లు మార్కాపురం వెళ్లినట్లు దర్యాప్తులో నిర్ధారణ అయింది. అక్కడ సాయికృష్ణను అదుపులోకి తీసుకున్న ఈ ముగ్గురు సిబ్బంది, ఒక ప్రైవేట్ వాహనంలో విజయవాడకు తరలించినట్లు ఆధారాలు లభించాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే టాస్క్‌ఫోర్స్ ఏడీసీపీ లతాకుమారి, ఎస్ఐ నవీన్, ఇద్దరు కానిస్టేబుళ్లను సుదీర్ఘంగా విచారించిన పోలీసులు.. వారి స్టేట్‌మెంట్లను రికార్డ్ చేశారు. అసలు ఎవరి రాతపూర్వక లేదా మౌఖిక ఆదేశాల మేరకు వీరు ప్రైవేట్ వాహనంలో మార్కాపురం వెళ్లారు?. అక్కడ సాయికృష్ణను అదుపులోకి తీసుకున్నాక ఎవరికి అప్పగించారు? అనే కోణంలో పోలీసులు లోతుగా విచారిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో నిబంధనల ఉల్లంఘన జరిగిందా అనే దిశగా ఆ రాత్రి స్టేషన్ రికార్డులను, సీసీటీవీ దృశ్యాలను అధికారులు ల్యాబ్‌కు పంపారు.